విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 16 మార్చి 2025 8 పేజీలు

ఇళ్ల స్థలాలివ్వాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

విశాలాంధ్ర -భీమవరం: అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలిచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని, టిడ్కో గృహాలు లబ్దిదారులకు అందించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కారదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేసారు. అర్హులైన పేదలకు ఇళ్ళ స్దలాలు ఇవ్వాలని కోరుతూ శనివారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భీమవరంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని, ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలు జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధి కారి హెచ్. చంద్రశేఖర్‌కు అందజేశారు. ధర్నా నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలపై ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేవరకు సీపీఐ పోరాడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు గజం భూమి కూడా కొనలేని పరిస్థితుల్లో వున్నారని, పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా సొంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వరకు ఆర్థిక భారం ▶మిగతా 2లో..

23 నుంచి సీపీఐ ప్రచార జాత

విశాలాంధ్ర- రాజమండ్రి: ప్రపంచంలోనే అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని, సోషలిజం, సెక్యులరిజం, సామాజిక న్యాయం, సమానత్వం ఇవి ప్రజలకు తెలియపరచడం కోసం సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా మార్చి 23 స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని ఆనాటి నుండి ▶మిగతా 2లో..

ప్లాస్టిక్ రహిత సమాజం కావాలి

ఇంటింటి ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శనివారం నగరపాలక సంస్థ అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీ- సింగిల్ యుజ ప్లాస్టిక్ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ, సంతకం ప్రచారం, పోస్టర్ ఆవిష్కరణ , స్టాల్స్ సందర్శన తదితర కార్యక్రమాల్లో రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్, శాసన సభ్యులు, మునిసిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ , ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మేము సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో అడుగులు వేస్తున్నా రని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టేజ్ బై స్టేజ్ విధానంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ▶మిగతా 2లో..

తూ.గో జిల్లా పరిషత్ సమావేశం

రూ.1014 కోట్లతో బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర - కాకినాడ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.70 లక్షలు మిగులుతో రూ. 1014 కోట్ల బడ్జెట్‌ను తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమోదించింది. తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య బడ్జెట్ సమావేశం శనివారం జడ్పీ సమావేశ హాలులో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చినరాముడు, రంపచోడవరం ఐటిడిఎ ప్రోజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం, డా బిఆర్ అంబేత్కర్-కోనసీమ జిల్లా డిఆర్ఓ బిఎల్ఎస్ రాజకుమారి ఆయా జిల్లాల నుండి పాల్గొన్నారు. సమావేశాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ వేణుగోపాలరావు ప్రారంభించగా, తొలుత ఇటీవల దివగంతులైన కాట్రేనికోన యంపిపి పాలెపు లక్ష్మి మృతికి సంతాపం ప్రకటిస్తూ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపా దిత అంచనా బడ్జెట్ ముసాయిదాను జెడ్పీ పరిపాలనాధికారి చదివి సభ్యులకు వివరిం చారు. తదుపరి బడ్జెట్‌లో పొందుపరిచిన ప్రతిపాదనలపై సమావేశం చర్చించి 2024-25 సంవత్సరానికి సవరించిన ఆదాయం 846.60 కోట్లు, సవరించిన వ్యయం 845.95 కోట్లుతో 65 లక్షల మిగులుతో రివైజ్డ్ బడ్జెట్‌ను ఆమోదించారు. రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి అన్ని పద్దులు కలుపుకుని మొత్తం 1013.80 కోట్లు ఆదాయ అంచనాతోను, అన్ని పద్దుల క్రింద మొత్తం వ్యయం 1013.10 కోట్ల అంచనాతోను వెరసి రూ.70 లక్షలు మిగులు బడ్జెట్‌ను సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదిం చింది. జిల్లా పరిషత్ ▶మిగతా 2లో..

పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం

కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి, మేయర్ నూర్జహాన్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమౌతుందని కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. శనివారం ఏలూరు ఆర్ఆర్.పేటలోని ఎన్టిఆర్ పార్కు వద్ద నిర్వహించిన స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమా మహేశ్వరరావు, వందనాల దుర్గా భవాని, ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సెట్‌వెల్ సిఇఓ ప్రభాకరరావు, మునిసిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, జున్నూరు కనక నరసింహారావు, పాము శామ్యూల్, ఈదుపల్లి పవన్, పలువులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ పార్కులో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ రిజర్వాయర్ ప్రహరీగోడకు పెయింటింగ్ వేశారు. అనంతరం జరిగిన సభలో ప్రతిజ్ఞ నిర్వహించి స్వచ్ఛత పరిశు భ్రతపై ప్రజల్లో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతినెలా మూడవ శనివారం స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ముఖ్యంగా ఒకసారి వాడి పారవేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వల్ల పర్యావరణం, పరిశుభ్రత ▶మిగతా 2లో..

ఆదమరిస్తే అంతే...

చెట్ల కొమ్మల్లో విద్యుత్ తీగలు

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: మండల కేంద్రంలోని 11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో ఎక్కడ చూసినా విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నది. నిత్యం రద్దీగా ఉండే బుట్టాయిగూడెం సామాజిక ఆరోగ్య ▶మిగతా 4లో..

పదవ తరగతి పరీక్షా కేంద్రాలు సిద్ధం

విశాలాంధ్ర- ముసునూరు: మండలంలోని మూడు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం తహసీల్దార్ కే. రాజకుమార్, మండల అభివృద్ధి అధికారి జి. రాణి, మండల విద్యాశాఖ అధికారి బి.వి.యస్ సుబ్బారావుతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 280 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా నలుగురు సప్లిమెంటరీ వారు ఉన్నారని తెలిపారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 194 మంది ఉండగా సప్లిమెంటరీ వారు ఒకరు ఉన్నారని, గోపవరంలో 120 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా ఒకరు సప్లిమెంటరీ వారు ఉన్నారని మొత్తంగా 594 మంది రెగ్యులర్ విద్యార్థులు ఆరుగురు సప్లిమెంటరీ వారు పరీక్షకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల అభివృద్ధి అధికారిణి జి. మణి కుమారి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పరిసరాలు శుభ్రం చేసినట్లు ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామ సభలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె హరికృష్ణ, బి. ప్రసాద్ బాబు, జూనియర్ పి. శేఖర్ బాబు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించడంతో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం సమీప అటవీ ప్రాంతంలోని ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్న కారులో ఉన్న వారు అదృష్టవశాత్తు ఎటువంటి గాయాల బారిన పడకుండా బయటపడ్డారు. డీసీఎం వాహనాన్ని ఢీకొన్న కారు ముందు భాగం నుజ్జు,నుజ్జు అయ్యింది. కారులో భార్యా భర్తలు, కొడుకు ప్రయాణిస్తు న్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న సేఫ్టీ బెలూన్స్ ఓపెన్ అవ్వటంతో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకో గలిగారు. వీరు సీట్ బెల్టులు పెట్టుకోవడం వల్ల ప్రమాద బారిన పడలేదు.ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తే భయంకరంగా కనిపించింది. ఇటువంటి ప్రమాదం నుంచి బయటపడటం కారులో ఉన్న వారు తీసుకున్న జాగ్రత్తలువల్ల, కారులోని సేఫ్టీ బెలూన్స్ ఓపెన్ అవటంవల్ల తప్పించు కోగలిగారని కారులో ప్రయాణం చేసే వారందరూ ఇటువంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నుంచి తప్పించుకోగలరని ప్రతి ఒక్కరూ అంటున్నారు.

ఆరోగ్యకర సమాజం (1వ పేజీ తరువాయి)

దెబ్బతింటుందన్నారు. 100 మైక్రాన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ బదులుగా క్లాత్, జూట్ వంటి ప్రత్యామ్నాయ వస్తువులు ఉపయోగించాలన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పర్యావరణ, పరిరక్షణకు అందరూ కృషిచేయాలన్నారు. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మట్లాడుతూ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా రూపొందిద్దామని పిలుపునిచ్చారు. ఏలూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

ఆమోదం

(1వ పేజీ తరువాయి)

ఆదాయంలో అంశాల వారిగా సాధారణ నిధులు రూ.28 కోట్లు, ప్రభుత్వం నుండి కేటాయించే శాలరీ గ్రాంటులు రూ.10.48 కోట్లు, నిర్దిష్ట ప్రయోజన గ్రాంట్లు రూ.46.09 కోట్లు, ద్వామా, గ్రామీణ నీటి సరఫరా, ఇతర శాఖల ద్వారా వచ్చే గ్రాంట్లు రూ. 922.39 కోట్లుగా ఉన్నాయి. జడ్పీ సాధారణ నిధుల నుండి షెడ్యూల్ కులాల సంక్షేమానికి 15 శాతంగా రూ. 2.97 కోట్లు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి 6 శాతంగా రూ.1.19 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 15 శాతంగా రూ.2.97 కోట్లు, అభివృద్ధి పనులకు 23 శాతంగా రూ. 4.55 కోట్లు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పశుసంవర్ధన, సాంఘిక సంక్షేమం తదితర సెక్టార్లకు 10 శాతంగా రూ.1.98 కోట్లు, కార్యాలయ నిర్వహణ వ్యయం కొరకు 15 శాతంగా రూ.2.97 కోట్లు కేటాయింపులను సర్వసభ్య సమావేశం ఆమోదించింది. అనంతరం జరిగిన అజెండా చర్చలో జడ్పీ సర్వసభ్య సమావేశాలకు తూర్పు గోదావరి, డా బిఆర్ఏ-కోనసీమ జిల్లాల కలెక్టర్లు హాజరు కాకపోవడం పట్ల ఎంఎల్సీ తోట త్రిమూర్తులు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో పాటు ఆ జిల్లాల జడ్పీటిసి సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా సమకూరిన మెటీరియల్ కాంపోనెంట్ నిధులను, గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌ల తీర్మానాలతో ప్రమేయం లేకుండా కలెక్టర్లు తమ ప్రాధాన్యత ప్రకారం కేటాయించడం పట్ల సభ్యులు అభ్యంతరం తెలుపుతూ, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని జడ్పీ చైర్మన్ ను సభ్యులు కోరారు. తమ జిల్లాలకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన అంశాలపై చర్యలు చేపడతామని తూర్పు గోదావరి జిల్లా జెసి ఎస్.చినరాముడు, డా బిఆర్అంబేత్కర్-కోనసీమ జిల్లా డిఆర్ఓ రాజకుమారి సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్లు బుర్రా అనుబాబు, మెరుగు పద్మలత, జడ్పీ సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్ గోపాల్, ఏఓ యం బుజ్జిబాబు జడ్పిటీసిలు, ఉమ్మడి తూగో జిల్లాలోని 4 నూతన జిల్లాల అధికారులు, పాల్గొన్నారు.

ప్రచార జాత

(1వ పేజీ తరువాయి)

ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు 20 రోజులపాటు సీపీఐ రాజకీయ ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తెలియజేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం జట్ల లేబర్ యూనియన్ అధ్య క్షులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో, వార్డుల్లో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం సాగించాలన్నారు. ప్రధాన మైన సెంటర్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతూ ఉద్యోగ అవకా శాలు దిగజారుతున్నాయని, ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు . భారత్‌లో ఆర్థిక అసమానతలు అత్యంత ప్రమాదకరంగా వేగంగా పెరుగుతున్నాయని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని మధు పేర్కొన్నారు. పార్టీ వందేళ్ళ చరిత్రను, సాధించిన విజయాలను విప్లవ గేయాలు, నాటకాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.లావణ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజం కావాలి

(1వ పేజీ తరువాయి)

తగ్గించాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం పై సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం చర్యల తీసుకోవలసి ఉందన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతినెలా ఒక థీమ్ తో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ , ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఆరోగ్యం కన్నా డబ్బులు విలువైనది కాదని గుర్తుంచుకోవాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే క్రమంలో వివిధ వ్యాపార సంస్థలకు, ప్రజలకి ఇంటింటి తిరిగి అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుష్కర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల స్టాల్స్ ప్రదర్శన తిలకించారు. అనంతరం నో టూ ప్లాస్టిక్ ఇంటింటి ప్రచార పోస్టర్ ఆవిష్కరించి , నో యూస్ ప్లాస్టిక్ సంతకాలు చేసి తమ వంతుగా మద్దతు తెలియ చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రా ప్రతిజ్ఞ చేశారు.ఈ ర్యాలీలో ఆర్ ఎమ్ సి అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థలాలివ్వాలి

(1వ పేజీ తరువాయి)

తగ్గుతుందన్నారు. జగనన్న నివేశన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు కూడా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడిచిందని, తాత్సార్యం చేయకుండా త్వరితగతిన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాలకై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ దన్నారు. ఇప్పటికే ఇళ్లులు లేని నిరుపేదల నుంచి వ్యక్తిగత అర్జీలను పూర్తి చేయించి ఆయా మండలాల్లో తహశీల్దార్, ఆర్డీఓలకు సమర్పించామని, తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి ఇళ్ల స్థలాలపై హామీ తీసుకున్నారని నెక్కంటి గుర్తు చేశారు. ధర్నాకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మీపతి, నామన వెంకటేశ్వరరావు, వై.వి.ఆనంద్, సిహెచ్ సుందర్, ప్రజానాట్యమండలి నాయకులు ఖాన్ భాషా, మహిళా నాయకులు గుబ్బల సావిత్రి, కట్టా పద్మావతి, వి.గౌరమ్మ, బోడసింగ్ వరలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు. అధికసంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

విద్యార్థులకు ఊరట

విశాలాంధ్ర-లింగపాలెం: ఇంటర్ పరీక్షలు ముగియటంతో విద్యార్థులు ఉపశమనం పొందారు.ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షలు శనివారంతో ముగిశాయి.పరీక్ష కేంద్రాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు ఎంతో ఊరటగా కనిపించారు. మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు15 రోజుల పాటు జరిగాయి. ధర్మాజీగూడెంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. దూర ప్రాంతం వెళ్ళి పరీక్షలు రాయకుండా దగ్గర్లోనే పరీక్షలు రాయడంవల్ల ఒత్తిడికి గురి కాలేదని విద్యార్థులు తెలిపారు. ఈపరీక్ష కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ రెండు కేంద్రాలలో ఫస్ట్ ఇంటర్లో 311మంది పరీక్షలు రాయాల్సి ఉండగా49మంది గైర్హాజ రయ్యారు. సెకండ్ ఇంటర్లో 295 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 27మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలకు డిపార్టెం టల్ అధికారులుగా రవి, మధులు చీఫ్ సూపరింటెండెంట్లుగా కౌముది, విజయ కుమారి వ్యవహరించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని లింగపాలెం మండలంలోని అన్ని పంచాయతీ లలో నిర్వహించారు. ఎంపీడీవో వాణి, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలని అధికారులు కోరారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అధికారులు పంచాయతీ స్థాయిలోని ఉద్యోగులను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలలో, పంచాయతీ కార్యాలయాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరిసరాలను శుభ్రం చేశారు.

కష్టపడే నాయకులకు బీజేపీలో సముచిత స్థానం

విశాలాంధ్ర-లింగపాలెం: సీనియర్ బిజెపి నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్ని కవటం పట్ల ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, లింగపాలెం మండలానికి చెందిన కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయంకుల చక్రధర రావు వీర్రాజును కలిసి అభినందనలు తెలి పారు. ఈయన సేవ లను బిజెపిఅధిష్టానం గుర్తించిందని అన్నారు. సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నిక చేయటంలో కూటమి ప్రభుత్వం చూపిన సహకారానికి అభినందనలు తెలిపారు.వీరితో పాటు బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్,తెలుగుదేశం నాయకులు పల్లె శ్రీను తదితరులు ఉన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జె. సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలలో 977 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, కొయ్యలగూడెం, పరింపూడి, కన్నాపురం, బయ్యనగూడెం జిల్లా పరిషత్ పాఠశాల, ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల సౌకర్యార్థం, బల్లలు, మంచినీరు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు సిద్ధపరిచామని, పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు సమయం కంటే ముందుగానే రావాలని ఆయన పేర్కొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలం, ఇల్లు నిర్మించాలి ఇవ్వాలి : సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఇళ్ళు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇవ్వాలని శనివారం జంగారెడ్డిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి జంపన వెంకటరమణరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించేందుకు రూ.1 లక్ష 80వేలు ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని స్థలాలు కేటాయించిందన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతాల్లో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదని, ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము పట్టణాల్లో నివాసయోగ్యంగా ఉండే స్థలాలలో రెండు సెంట్లు స్థలం, గ్రామాల్లో మూడు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, ద్వారకాతిరుమల మండల సిపిఐ కార్యదర్శి గొలిమే బాలయేసు, కలపాల శ్రీరాములు,చందా త్రిమూర్తులు, తాళ్లూరి నాగరాజు బొడ్డు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేపట్టండి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-చింతలపూడి: సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు వేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 50 శాతం వరకే గుంతలు పూడ్చారని మిగతావి అలాగే ఉన్నాయని వాటిని వెంటనే పూడ్చాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. చింతలపూడి పట్టణంలోని గురుపట్లగూడెం రోడ్డులో ఎక్కడ గుంతలు అక్కడే ఉన్నాయని, బైపాస్‌లో అక్కడక్కడ చింతలపూడి నుంచి సుప్రీం పేట చింతలపూడి నుంచి పాత చింతలపూడి చింతలపూడి నుంచి నాగిరెడ్డిగూడెం ఈ రోడ్లలో ఎక్కడ గుంతలు అక్కడే ఉన్నాయని వీటిని వెంటనే పూడ్చాలని ఆర్అండ్బి. ఏఈకి పంచాయతీరాజ్ అధికారులకు సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినత పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే కాలేశా, తాడిగడప మాణిక్యాలరావు,మోర్లా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ

విశాలాంధ్ర -కామవరపుకోట: ప్రజలకు అవసరమైన గతంలో ఉన్న ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఏఐటియుసి చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో జంగారెడ్డిగూడెం నుండి కామవరపుకోట ఏఆర్ పాలెం, జగ్గవరం, టీ. నరసాపురం మీదుగా చింతలపూడి సర్వీస్ ఉండేదని ఆ సర్వీస్ వల్ల విద్యవైద్య అవసరాల కోసం చింతలపూడి, కామవరపుకోటకు మధ్యలో ఉన్న గ్రామస్తులు ఆ బస్సుల పైన ఆధారపడి ప్రయాణించి తమ అవసరాలు తీర్చుకునేవారన్నారు. గత కొన్నేళ్లుగా ఆ బస్సులు లేక ప్రజలు ఆటోలపై ఆధారపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం నుండి కామవరపుకోట పునుకుమాడు కంచన గూడెం ప్రగడవరం మీదుగా చింతలపూడి వెళ్లే సర్వీసును కూడా రద్దు చేయడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నార్నారు.ఏలూరు నుండి కామవరపుకోట బొర్రంపాలెం మీదుగా తిరుమలదేవి పేట బస్ సర్వీస్ ఉండేదని, ఉదయం ఒక సర్వీస్, సాయంత్రం సర్వీస్ నైట్ హాల్టు సర్వీస్ ఉండేవని ఆ సర్వీస్ రద్దు చేయడం ద్వారా ఆయా గ్రామాల ప్రజలు ఏలూరుకు వెళ్లడానికి అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.ప్రజా రవాణా శాఖ అధికారులు తక్షణం స్పందించి పునరాలోచించి బస్ సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర-చింతలపూడి: ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్‌లో వేగిలింగేశ్వర చెరువు వద్ద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలుఈ ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని రోషన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతి కమిషనర్ పావని, తెలుగుదేశం పార్టీ నాయకులు,చిట్టూరి ధర్మ రాజు, తాటిఅప్పరావు,కొత్త పుడిశేషగిరిరావు,చింతలపూడి జనసేన మండల అధ్యక్షుడు చీదరాల మధు బాబు. బీజేపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయవద్దని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వ్యాపారస్తులకు, గ్రామస్తులకు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ కుమార్, ఈవోపీఆర్డి సతీష్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, బొల్లిన నిర్మల కిషోర్, చింతల వెంకటరమణ, జనసేన పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, బలుసు నాగేశ్వరరావు, ముప్పిడి చినబాబు, కూటమి పార్టీల నాయకులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడి కేంద్రాల టీచర్లు, సచివాలయాల ఉద్యోగులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి చదువు సమాజానికి మేలు

విశాలాంధ్ర -భీమవరం: పేదవాడు ఉన్నత చదువులు చదివితే దేశానికి, రాష్ట్రానికి ఎంతగానో మేలు జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల 45వ వార్షికోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణంరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో యువత కొరత పెరుగుతుందని ప్రస్తుతం ఉన్న యువతకు ఉన్నత అవకాశాలు లభిస్తాయని దీనిని విద్యార్థులు యువత గమనించాలని నొక్కి చెప్పారు. ఎంత నిరుపేదైనా క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తను ఆ విధంగా ఎందరో విజయాలు సాధించిన యువతను గమనించానని ఆయన పేర్కొన్నారు. కళాశాల వ్యవస్థాపకులు కీ.శే. సాగి రామకృష్ణంరాజు గ్రామీణ ప్రాంతమైన చినఅమిరంలో ఇంజ నీరింగ్ కళాశాల స్థాపించి ప్రపంచానికి ఉత్తమ ఇంజనీర్లను అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సెక్రటరీ కం కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత వర్మలు మాట్లాడుతూ కళాశాల అన్ని విధాల అభివృద్ధి చెందటం వల్ల ప్రపంచ దేశాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా అకాడమిక్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించారు. రాష్ట్రస్థాయి అధ్యాపక క్రికెట్ టోర్నమెంట్లో నాలుగు సార్లు విజేతగా నిలిచిన కళాశాల అధ్యాపక క్రికెట్ టీంకు 80 వేల రూపాయలు విలువైన క్రికెట్ కిట్ అందించారు. కళాశాలలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బయటకు వెళ్లిన 26 మంది విద్యార్థినీ విద్యార్థులకు బంగారు, రజిత పతకాలతో పాటు నగదు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

16,17 తేదీల్లో గుంటూరులో బి.కె.యం.యు. రాష్ట్రస్థాయి వర్క్‌షాపు

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.యం.యు)రాష్ట్రస్థాయి వర్క్ షాపు ఈనెల 16,17 తేదీలలో గుంటూరులో జరుగుతుందని బి.కె.ఎం.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ఎంపికైన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తలు ఈనెల16వ తేదీ ఉదయం గం.10:30లకు గుంటూరు కొత్తపేటలో ఉన్న సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవనమునకు చేరుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ వర్క్ షాపులో ఉపాధి హామీ చట్టంపై, గ్రామీణ కష్టజీవులు-సంక్షేమం-అభివృద్ధి పైన మేధావులు పాల్గొని కార్యకర్తలకు బోధిస్తారని వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామీణ పేదల సమస్యలపై అనేక అంశాలపై వర్క్ షాపులో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాల నుండి ఎంపికైన వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రధానోపా ధ్యాయులు ఉస్సే కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు డాన్సులతో, పాటలతో ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల రాజకుమారి, రాజ్యలక్ష్మి, కనకమహాలక్ష్మి , వార్డ్ మెంబర్ పులపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

ఖండవల్లిలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-తణుకు: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్మికులు,సిబ్బంది కలసి పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, ప్లాస్టిక్ సంచులను తొలగించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని నిర్ణయించారు.సంస్థ ఫైనాన్స్ మేనేజర్ శాంతయ్య, మానవ వనరుల అభివృద్ధి విభాగం అధికారి స్వామి, సురేష్‌సిబ్బంది నటరాజ్, వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్మికులతో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రపరిచారు.

పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- పాలకోడేరు : ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి పెనుమత్స శివ నాగరాజు ఒక ప్రకటన తెలియజేశారు. దీనికి సంబంధించి మండల వ్యాప్తంగా నాలుగు కేంద్రాలు కేటాయించినట్టు దీనిలో భాగంగా పాలకోడేరు జిల్లా పరిషత్ పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 110 మందికి, ప్రైవేట్ విద్యార్థులు 54 మందికి మోగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 104 మందికి, ప్రైవేట్ విద్యార్థులు 24 మందికి, గొల్లలకోడేరు జిల్లా పరిషత్ పాఠశాలలు రెగ్యులర్ విద్యార్థులు 160 మందికి, శృంగ వృక్షం జిల్లా పరిషత్ పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 226 మందికి, ప్రైవేట్ విద్యార్థులు 26 మందికి మొత్తం మండల వ్యాప్తంగా 704 మంది విద్యార్థులకు ఈ నాలుగు కేంద్రాలు కేటాయించి కట్టుదిట్టమైన భద్రతల మధ్య పరీక్షలు నిర్వహించుటకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులందరూ ఏ విధమైన తొందరపాటు పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర-టి నరసాపురం: పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని వైద్యాధికారులు డాక్టర్ ఆర్.ఫణీంద్ర బాబు, డాక్టర్ ఎఎం ఆంజనేయులు తెలిపారు. టి నరసాపురం,బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పరిసరాలు శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో గదులన్నీ శుభ్రం చేసి ఆసుపత్రి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించినట్లు తెలిపారు. ప్రతి నెల ఒక్కొక్క నినాదంతో ముందుకు సాగడం జరుగుతుంది అన్నారు. ఈ నెల నినాదం ప్లాస్టిక్ రహిత సమాజం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి జె. కల్పనా రాణి,హెల్త్ సూపర్ వైజర్లు పి.మావుళ్ళమ్మ, ఎండి ఎఎస్ బేగం, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం : గణపవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నాడు పారిశుద్ధ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గణపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికల హై స్కూల్ నుండి విద్యార్థులకు అవగాహన కల్పించి గణపవరం మెయిన్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్యం పై స్లోగాన్ లతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, మండల విస్తరణాధికారి పి.వి.సత్యనారాయణ, జనసేన నాయకులు తోట శ్రీను, బీజేపీ నాయకులు అడపరెడ్డి సీతయ్య, పంచాయతీ కార్యదర్శి దార్ల శివరామ ప్రసాద్ గ్రేడ్1 కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనిధి సొమ్ములు పక్కదారి

విశాలాంధ్ర- జీలుగుమిల్లి : జీలుగుమిల్లి గ్రామానికి చెందిన ఆశాజ్యోతి డ్వాక్రా గ్రూపు వారు జనవరి 31న మూడు లక్షలు శ్రీనిధి వేశారు. వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం వలన ఆశాజ్యోతి డ్వాక్రా సంఘానికి సొమ్ములు పడకుండా జంగారెడ్డిగూడెం మండలం మంగి శెట్టి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తికి మూడు లక్షలు తన ఖాతాలో జమ అయ్యాయి. మూడు రోజులైనా డబ్బులు పడలేదని బ్యాంకుకు వెళ్ళగా అది వేరే వాళ్ళకి పడటంతో ఆశాజ్యోతి డ్వాక్రా సంఘం మహిళలు నిలదీశారు. వెలుగు సిబ్బంది మూడు లక్షలు తన ఖాతాలో పడిన వ్యక్తి దగ్గరికి వెళ్లి అడగగా ఖర్చు అయి పోయాయి.. తర్వాత ఇస్తాను అని వాయిదాలు వేయడంతో ఫిబ్రవరి 12వ తేదీన జీలుగుమిల్లి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వెలుగు ఏపిఎం ఎన్.ఝాన్సీ తెలిపారు. ఆ వ్యక్తి నుండి 3 లక్షల రికవరీ చేసి ఆశాజ్యోతి గ్రూపునకు త్వరలోనే ఇవ్వనున్నట్టు తెలిపారు. వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం వలనే తమ గ్రూపు శ్రీనిధి సొమ్ములు వేరే వ్యక్తికి ఎలా జమ చేశారు అని నిలదీశారు. శ్రీనిధి సొమ్ములు తమకు ఇప్పించకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రూపు సభ్యులు ఎంపీపీ కోర్స పోచమ్మ, మానూరి శారద, కొండపర్వ మంగ, దేవుడు శివ నాగేశ్వరి అన్నారు. వీరితోపాటు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ కొండలరావు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర -భీమవరం: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎఎస్ఆర్ నగర్ పార్కు వద్ద సింగిల్ యుజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ పి.త్రినాద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగం పంచుకోవాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, వస్తువులపై అవగాహన కలిగి ఉండాల న్నారు. క్లీన్ భీమవరం అమలుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రిలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత - ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చేశారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత, స్వచ్ఛ ఆసుపత్రి ఆరోగ్యానికి మైత్రి అని నినాదంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్ర పరచడం, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం గూర్చి, వ్యర్థపదార్థాల ద్వారా ఆర్గానిక్ కంపోస్ట్ ఎలా చేయాలి అనే దానిపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఏ వ్యాధులు దరి చేరవని ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవా లని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - గణపవరం: మండల పరిధిలో ప్రతి గ్రామంలో పారిశుధ్య విషయంలో అశ్రద్ధ చేయకుండా ప్రజలు వారి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని ఆరోగ్యాలను కాపాడుకోవాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. బేబీ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం గణపవరం మండలం సరిపల్లె గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం, తడి పొడి చెత్త వేరుగా ఇవ్వడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుందని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలుమూరి లక్ష్మీ భవాని, పంచాయతీ కార్యదర్శి దైవాల రామాంజనేయులు, శ్రీనివాసరావు విద్య జ్యోతి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు విద్యాజ్యోతి స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే...

(1వ పేజీ తరువాయి)

కేంద్రం సమీపంలో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తాకుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు నిర్వహించాల్సిన విద్యుత్ అధికారులు ఏమి పట్టినట్లుగా వాటిని గాలికొదిలేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఎక్కడ చూసినా విద్యుత్ తీగలు చెట్ల కొమ్మలతో పెనవేసుకొని దర్శనమిస్తు న్నాయి. ప్రత్యేక నిధులు కేటాయించి సీజనల్‌గా నిర్వహించాల్సిన ట్రీ కటింగ్ పనులు నిర్వహించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా, ప్రతి ఏడాది సీజనల్‌గా విద్యుత్ పనుల మరమ్మతులకు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మ లను తొలగించ డానికి విద్యుత్ శాఖ ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుంది. ప్రత్యేక నిధులు వెచ్చించి ట్రీ కటింగ్ పనులు నిర్వహించాల్సిన అధికారులు అరకొరగా మరమ్మతు పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తాకుతూ అత్యంత ప్రమాదకరంగా ఉన్నా యని, వర్షాకాలంలో ఈదురు గాలులకు, వేసవికాలంలో వీచే వడగాల్పులకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు వాపోతున్నారు. నిత్యం విద్యుత్ అధికారులు ఈ ప్రధాన రహదారి వెంట వెళుతూ చూస్తూ కూడా పట్టించుకో కుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆగ్రహిస్తున్నారు. విద్యుత్తుతో ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

ఏలూరు జిల్లా పోలవరం మండలం కోండ్రుకోట పంచాయతీకి చెందిన **పూనెం గోపి కృష్ణ s/o రంగారావు** అనే వారివి **2022 తేదీన 10వ తరగతి చెందిన మార్క్ లిస్టు** కోండ్రుకోట నుండి జిరాక్స్ నిమిత్తం పోలవరం వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికితే ఈ నెంబరుకు సంప్రదించగలరు. **7382180100**

దోమలతో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధి కారిణి ఎస్తేరు రాణి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శనివారం బోదకాలు వ్యాధిగ్రస్తులకు కిట్లను అందజేశారు. ఎస్తేరురాణి మాట్లాడుతూ బోదకాలు నివారణకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు ఇస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తస్లీమా, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిరోధించాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ప్లాస్టిక్‌ను నిరోధించి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిఎల్‌పిఓ రజావుల్ల సూచించారు. శనివారం జీలుగుమిల్లిలో స్వర్ణ ఆంధ్ర...స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణదారులకు ప్లాస్టిక్ రాహిత్యం పై కొన్ని సూచనలు చేశారు. ప్లాస్టిక్ నిరోధించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటలక్ష్మి, సర్పంచ్ సిరి జగదాంబ, వెలుగు ఎపిఎం ఎన్. ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి పి.అశోక్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని సింగనపల్లి కాలనీలో ఉన్న క్యాంపు కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. తమ గ్రామాల్లో సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని రవ్వారిగూడెం, కెఆర్ పురం గ్రామస్తులు శ్రీనివాసులుకు వినతులు సమర్పించారు. పంచాయతీలలో బడ్జెట్ ఉన్న మౌలికసదుపాయాలు విషయంలో పంచాయతీ కార్యదర్శులు జాప్యం చేస్తున్నారని వారు వివరించారు. ఈ మేరకు ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు పంచాయతీల నుంచి వచ్చిన గ్రామస్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం , చినకామనపూడి
ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా
అర్.ఓ.సి.నెం.2/2025 **టెండరు ప్రకటన** తేది : 13-03-2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, **చినకామనపూడి గ్రామ పంచాయతీకి 2025-26 సం॥నకు** కాంట్రాక్టు పద్ధతిపై రోజువారీ వేతనంపై కాంట్రాక్టు లేబరుగా వినియోగించుకొనుటకు **ది. 20-03-2025**వ తేదీ సాయంత్రం 3.00 గం॥లకు **చినకామనపూడి పంచాయతీ** కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచే గానీ, లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు తీసుకొనబడి అదేరోజు అప్పటికి హాజరుగా ఉన్న టెండరుదారుల సమక్షంలో అదే రోజు సాయంత్రం 4.00 గం॥లకు సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు సమయమునందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	టెండరు కాలపరిమితి	ధరావతు
1	పీడబ్ల్యూఎస్ స్కీము నిర్వహణ 1 వ్యక్తి	ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు	1000/-
2	పారిశుద్ధ్య పనుల నిర్వహణ స్వీపరు 1 వ్యక్తి	ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు	1000/-

పి.ఎస్.నోట్ : 1. సదరు పనులు నిర్వహణకు పూర్వ అనుభవము ఉన్నవారికి, ప్రస్తుతం పనిచేయుచున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. సదరు పనులకు పేమెంట్ గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి ఇవ్వబడును. 3. ఇతర విషయములనందైనను గ్రామ పంచాయతీ, చినకామనపూడి వారిదే తుది నిర్ణయము.

సం/- చిట్టూరి వి.వి.యస్.నాంచారయ్య
సర్పంచ్, చినకామనపూడి

సం/- కె. అదిలక్ష్మి
కార్యదర్శి, చినకామనపూడి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - కడియం : ప్రజలు భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రను సాధిద్దామని కడియం ఎంపిడిఓ కె రమేష్ అన్నారు. మండలం కేంద్రమైన కడియం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం గ్రామ సర్పంచ్ మోసి గంటి సత్యవతి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. స్థానిక పంచా యతీ కార్యాలయం నుంచి గ్రామ వీధుల్లో భారీర్యాలీ నిర్వహించి, అనేక రకాలు నినాదాలు చేస్తూ వ్యాపారులకు, ప్రజలకు కార్యక్రమం గుర్చి వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, ప్రతిఒక్కరు బాధ్యతగా పని చేయాలని కోరారు. అనంతరం స్థానిక దేవి సెంటర్ నందు మానవహారం నిర్వహించి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మార్గాని పుట్టినరోజు

విశాలాంధ్ర - కడియం : రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ జన్మదిన వేడుకలు కడియం మండలం కడియపులంక మార్గాని గెస్ట్‌హౌస్ నందు అభిమానులు, నాయకుల మధ్య శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కరాటే ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. గోరంట్ల చేతుల మీదుగా నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. కుటుంబ సభ్యులు అభిమానుల మధ్య మార్గాని కేక్ కటింగ్ చేశారు. అనంతరం కడియపులంక గ్రామదేవత ముసలమ్మ తల్లి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఆలయ కమిటీ సభ్యులు మార్గాని దంపతులను సత్కరించారు.

17 నుంచి పది పరీక్షలు

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి మండలంలో మార్చి 17 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఎంఈఓలు ఎం తిరుమల దాసు , కేఎస్ఆర్ వివి అప్పారావు తెలిపారు. దేవరపల్లి ఎంఈఓ కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 1132 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో 200 మంది రెగ్యులర్ 8 మంది ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 208 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. దేవరపల్లి చైతన్య స్కూల్లో 200 మంది రెగ్యులర్ ఏడుగురు ప్రైవేటు మొత్తం 207 మంది, భాష్యం స్కూల్లో 200 మంది రెగ్యులర్ ఇద్దరు ప్రైవేటు మొత్తం 202 మంది, చెన్నాయిగూడెం జడ్పీ హైస్కూల్లో 220 మంది విద్యార్థులు రెగ్యులర్ 9మంది ప్రైవేట్ మొత్తం 229. ఎర్నగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 280 మంది రెగ్యులర్ ఆరుగురు ప్రైవేటు మొత్తం 286 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 50 మంది నిర్వహణ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు మండలంలో 1132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ ధ్యేయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 22 వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా నాడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని అలాగే మిగతా పథకాలను త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - గండేపల్లి : ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, లేకుంటే భవిష్యత్తులో వాతా వరణంలో పెను మార్పులు సంభవిస్తాయని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమము నిర్వహిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 12 నెలలకు 12 అంశాలతో నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాతి బుజ్జి మాట్లాడుతూ ఒకసారి వినియోగానికి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలనే అంశాన్ని వివరించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోపల, బయట చుట్టూ పరిసరాలు శుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏఓ కె చంద్రరావు, ఈవోపీ రమేష్, కార్యాలయ సిబ్బంది, మరియు ఎన్ఆర్‌జియస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంతో పల్లెలు పరిశుభ్ర వాతావరణంలో ఆహ్లాదకరంగా ఆరోగ్యమైన రీతిలో ఉంటాయని రామచంద్రపురం ఇన్‌ఛార్జి డీఎల్‌పిఓ, ఎంపీడీఓ ఏ రాజు అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ నిర్వహించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామ సచివాలయాల వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ సంయుక్తంగా భారీ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను వివరించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ రాజు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా మారుతుందన్నారు. పరిసరాలు అధ్వానంగా ఉన్నచోట స్థానికులతో కలిసి ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ చీపుర్లను చేతబట్టి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పినపళ్లలో సర్పంచ్ సంగీత సుభాష్, ఆలమూరు సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా ఆధ్వర్యంలో గ్రామస్తులకు తడిచెత్త, పొడి చెత్త నిల్వ చేసుకునేందుకు వీలుగా ప్లాస్టిక్ బుట్టల పంపిణీ జరిగింది.

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలమూరు : భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయం చేసుకుని చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలని శాసనసభ్యులు బండారు సత్యానందరావు సూచించారు. శనివారం దేవస్థానం ఆవరణలో వివిధశాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఆర్డీవో శ్రీకర్, డిఎస్పీ సుంకర మురళీమోహన్, దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ, ఈవో ఉండపల్లి వీర్రాజు చౌదరితో పాటు పలు శాఖల అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 28నుంచి జరగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాది భక్తులు తరలివస్తారని, సమయం దగ్గరపడుతుండటంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అమ్మవారి ఆలయం ఎదురుగా దాత దాసరి అమ్మిరాజు సహకారంతో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. ఆయనను అభినం దించారు. పడమటి రాజగోపుర నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు రూ.1లక్ష విరాళాన్ని పారిశ్రామికవేత్త వట్టికూటి సతీష్, అమ్మవారి ఆలయంలో ఏసి ఏర్పాటు కోసం రూ.60 వేలను చుంద్రు శ్రీనివాస్‌లు ఎమ్మెల్యే చేతుల మీదుగా దేవస్థానం అధికారులకు అందించారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు మండపేటకు చెందిన శిల్పి శ్రీనివాస్ రూపొందించిన 35 కిలోల పంచలోహ శ్రీనూకాంబికా అమ్మవారి ఉత్సవ మూర్తిని దేవస్థానం అధికారులకు, అర్చకులకు ఎమ్మెల్యే సత్యానందరావు అందించారు. శిల్పి శ్రీనివాస్‌ను ఆయన అభినం దించారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ.15లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును, ఓఎన్‌జీసీ, పంచాయతీరాజ్ శాఖ సహకారంతో రూ.15లక్షలతో నిర్మించిన గోదామును ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కెజె ప్రకాష్ బాబు, ఎస్సై అశోక్, ఎక్సైజ్ ఎస్సై రాంబాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి డా సాయికిశోర్ పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న ఎస్పీ

విశాలాంధ్ర - సామర్లకోట : భీమేశ్వర స్వామి ఆలయాన్ని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ దర్శించుకున్నారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ఉన్న పంచారామ క్షేత్రాన్ని శనివారం జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులతో కలిసి భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నంది మండపంలో వేద పండితులు ఎస్పీ కుటుంబ సభ్యులకు వేద స్వస్తి పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంటా పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సీఐ కృష్ణ భగవాన్, ఎస్సై మౌనిక, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర -కొవ్వూరు : ప్రకృతి వ్యవసాయం చేయుట ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించి అధిక దిగుబడులను సాధించగలమని తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని లిటరరీ క్లబ్ నందు కొవ్వూరు మండల పరిధిలో రైతులకు అధికారులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మాధవరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమని రసాయనాలతో పంటలను పండించడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ప్రజలకు మెరుగైన ఆరోగ్యంతో పాటు రైతులకు అధిక దిగుబడులను సాధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా డీపీఎం బి తాతారావు తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కోఆర్డినేటర్ సిహెచ్ వి నరసింహ రావు సీనియర్ శాస్త్రవేత్త మణికొండ శ్రీనివాసరావు కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి చంద్రశేఖర్ 3 మండలాల వ్యవసాయ అధికారులు ఏపిఎం డిఆర్‌డిఏ ఏపీ సీ ఎన్న ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెత్తను వేర్వేరు బుట్టల్లో వేసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా బుట్టల్లో వేసుకుని పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రజలకు, దుకాణదారులకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన జగ్గంపేటలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ వీధుల్లో గృహాల వద్ద, షాపుల వద్ద వేసిన చెత్తను వారితోనే తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మీ గృహాలలో, షాపులలో వినియోగించిన చెత్తను రోడ్లపై వేయకుండా గ్రీన్ అంబాసిడర్ వచ్చేవరకు డస్ట్ బిన్లలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె వి ఆర్ రమేష్, జగ్గంపేట ఈవోపీఆర్డీ సూర్య భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి శివ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి పది పరీక్షలు : ఎంఈవో

విశాలాంధ్ర - గండేపల్లి : ఈనెల 17న జరగబోయే పదోతరగతి పరీక్షలు మూడు సెంటర్లో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి కె హెచ్ నాయక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండేపల్లి నందు 183, మల్లేపల్లి 180, తాళ్ళూరు 161 మంది విద్యార్థులు మొత్తం 524 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. ఈ పరీక్షలు మార్చి 17 నుండి మార్చి 31 వరకు జరుగుతాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు ఈ పరీక్షలు నిర్వహణ జరుగుతుంది. మండలంలో మూడు సెంటర్లలోనూ తరగతి గదులు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చుని పరీక్షలు రాయుటకు బెంచీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు కలగజేసినట్లు ఎంఈఓ తెలిపారు. శనివారం అన్ని సెంటర్లలోనూ ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి గల ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ బాలరాజు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించి, కళాశాల పరిసరాల్లోని చెత్తను వేర్వేరుగా సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ పివివి సత్యా నారాయణ, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి విశ్వశ్వర్, కెమిస్ట్రీ ఆధ్యాపకులు వి మల్లికార్జున శర్మ, తెలుగు ఆధ్యాపకులు డి సత్యలత, ఫిజిక్స్ ఆధ్యాపకులు వి గోపాలకృష్ణ, కామర్స్ అధ్యాపకులు పి పద్మ శేఖర్, కె వెంకట రావు, హిస్టరీ అధ్యాపకులు ఆర్ శ్రీను, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - కడియం : పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని, తద్వారా మీ జీవితాలను బాగుపరుచుకోవాలని, కష్టపడినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని ఎల్.ఎఫ్.జె.సి వెల్ఫేర్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆచార్య ఉదయ్‌కిరణ్ అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 168 మందికి పరీక్ష సామాగ్రి అట్ట, పెన్ను, పెన్సిల్, స్కేల్, స్వీట్స్ అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇంచార్జ్ హెచ్ ఎం రామకృష్ణంరాజు, స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దాతల ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాబట్, అరుణ ఫిలిప్, సిస్టర్ విజయ గ్రేస్, అనిల్, సాల్మన్, సూర్య పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - పెదపూడి : గ్రామాల్లో గ్రామ దేవతలను నిత్యం భక్తి శ్రద్ధలతో పూజించాలని, తద్వారా ఆ గ్రామాలు సస్యశ్యామలంగాను, సిరిసం పదలతో వర్ధిల్లుతాయని వైఎస్సార్సీపీ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో పెద్ద వీధిలో పునర్నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శనివారం ఉదయం 10.29 నిమిషాలకు నూతన విగ్రహాల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్ర మంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, కాకర సాయిబాబు, మాజీ సర్పంచ్ మార్ని రుద్ర ఉమామహేశ్వరరావు (పెద్దబ్బు), కాకర రామచంద్రరావు(చందు), మార్ని పెదబాబు, ఈదేటి రాంబాబు, చేవా సత్యనారాయణ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం..పచ్చదనం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప శనివారం ప్రారంభించారు. సామర్లకోట పట్టణ పరిధిలో ఉన్న సామర్లకోట సెంబర్ టు మార్కెట్ వద్ద మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిన్న రాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై ప్రజల అవగాహన కలిగి ఉండా లన్నారు. అందరూ కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెప్మా శాఖల ఆధ్వర్యంలో గుడ్డ సంచులను వ్యాపారులకు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కల వలన పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడే గుణం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు గ్రామాలను శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనంపై మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య ప్రతిజ్ఞ చేయించారు.

పరిశుభ్రతపై అవగాహన: అమ్మాజీ

విశాలాంధ్ర-తాళ్లపూడి : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలో ప్రతి శనివారం గ్రామ పంచాయతీలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా వేగేశ్వరపురం సర్పంచ్ కొమ్మిరెడ్డి పరస రామారావు అధ్యక్షతన కార్యదర్శి నాగాంజ నేయులు పంచాయతీ వద్ద నిర్వహించిన సమావేశం లో ఎంపీడీఓ టి.బి.వి.రమణ పాల్గొన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్‌పైన అవగాహన కల్పించారు. డి.ఎల్.పి.ఓ అమ్మాజీ మాట్లాడుతూ గ్రామలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, ప్రజలకు పదే పదే అవగాహన కల్పించాలన్నారు. అన్నదేవరపేట లో సర్పంచ్ ఎలిపే సుధారాణి అధ్యక్షతన కార్యదర్శి డి.శ్రీనివాస్ కార్యక్రమాలను చేపట్టారు. శ్రీనివాస మాట్లాడుతూ గ్రామస్థులతో ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. మలకపల్లి లో స్థానిక పి.ఎచ్.సి ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. తాళ్లపూడి లో ఇంచార్జి ఏ.ఒ. పి.ఆర్.డి వీరన్న అద్వర్యం లో సమావేశం అనంతరం ర్యాలి నిర్వహించారు. మలకపల్లి లో సర్పంచ్ రాపాక రాజేశ్వరి అద్వర్యం లో కార్యదర్శి కామేశ్వరి ఆధ్వర్యంలో సచివాలయంలో సమావేశం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డా.అన్నపూర్ణ, డా.సుచందన పాల్గొన్నారు. గజ్జరం లో సర్పంచ్ రాంబాబు అధ్యక్షతన కార్యదర్శి వెంకట్రామనమ్మ సమావేశం నిర్వహించారు. పలు పంచాయతీల్లో చేపట్టిన ఈ కార్యక్రమాల్లో పంచాయతీ , సచివాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈవో

విశాలాంధ్ర - సీతానగరం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం అని మండల విద్యాధికారి స్వామి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్చ 17వ తేదీ అనగా సోమవారం నుండి జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవి రఘుదేవపురం జిల్లా పరిషత్ పాఠశాల, వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, సీతానగరం ప్రభుత్వ పాఠశాల, చినకొండేపూడి సూర్యచంద్ర ప్రయివేటు పాఠశాలలను కేంద్రాలుగా కలవు. ఈ పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలల నుండి 198 మంది బాలురు, 218 మంది బాలికలు మొత్తం 416 మంది. ప్రైవేటు పాఠశాలల నుండి 141 మంది బాలురు, 129 మంది బాలికలు కలిపి మొత్తం 270 మంది పరీక్షకు హాజరు అవుతున్నారు అని అన్నారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్లు వసతులు, మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పరీక్షకు హాజరు అయే విద్యార్థులు ఆర్టీసీ బస్సులో హాల్ టికెట్లను చూపిస్తే ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు.

పరిసరాలు పరిశుభ్రం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సొసైటీ కార్యదర్శి సీఈవో కల్లూరి శ్రీనివాస శర్మ సిబ్బంది ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. శనివారం ఉదయం సొసైటీ కార్యాలయం, సొసైటీ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఎరువుల గోడౌన్ మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో కల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శు భ్రపరచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది గుడ్ల వెంకటేశ్వరరావు పసుపులేటి రాధాకృష్ణ కవల రమేష్ అంకోలు మణికంఠ రైతు నాయకులు ఉప్పులూరి వెంకట్రావు కొండపల్లి దొరయ్య సుంకర సుంకర సుబ్రహ్మణ్యం కొట్టరు సత్యనారాయణ నందిగాం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలమూరు : నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం పని చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని పెదపల్ల గ్రామానికి చెందిన గిద్ద మహేష్ భీమేశ్వర షణ్ముఖ్ అనే చిన్నారికి అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని వారి అవసరార్థం రూ.2.50 లక్షల ఎల్ఓసీ(లెటర్స్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ పత్రాన్ని బాధితునికి అందజేసినట్లు సత్యానందరావు వివరించారు. ఈ మేరకు తన నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావుకు, ఉదార స్వభావం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు షణ్ముఖ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి, జగ్గంపేట : కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరి పైన ఉండాలని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో పెంటకోట నాగబాబు దంపతులచే శని వారం కల్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చంటిబాబు, గిరిబాబులకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. వారు స్వామివారిని దర్శించుకుని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమల గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర - పెదపూడి, అనపర్తి : పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని పంచాయతీ విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా పెదపూడి సర్పంచ్ కె కృష్ణమూర్తి, మండల నేతలు పుట్టా గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి సారథ్యంలో చెత్త నుండి సంపద కేంద్రం గ్రామసభ నిర్వహించారు. మండల విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి ఉషారాణి సమక్షంలో చెత్త నుండి వద్ద జరుగుతున్న ప్రక్రియను ప్రజలకు వివరించారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన క్యాన్సర్లు వస్తున్నాయని అన్నారు. అందరూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయవలసి బాధ్యత అందరిపై ఉందని ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - జగ్గంపేట : సుపోషిత గ్రామాల దిశగా ముందడుగు వేయాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఈ శనివారం ఐసీడీఎస్ జగ్గంపేట ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం పూర్ణిమ అధ్వర్యంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సెంటర్ నుండి ఐసీడీఎస్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అందమైన ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, భావితరాల భవిష్యత్ కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఈ సందర్భంగా ఎంపిడిఓ సూచించారు. ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు మనం అందరం ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సూర్య భాస్కరరావు, వెలుగు ఏపిఎం బి ప్రశాంతి, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్, పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

ఇసుక సరఫరాలో పారదర్శకత ఉండాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇసుక సరఫరా విధానం ఉండాలని ఈ అంశంపై ప్రతి నెల ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించడం జరుగుతోందని మైన్స్ కమిషనర్, ఇండస్ట్రీస్ ముఖ్య కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం డిఎల్ఎస్ఎ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ కుమార్ మాట్లాడుతూ, ఉచిత ఇసుక సరఫరా విధానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన వ్యవస్థీకరణ విధానం అమలు చేయటం జరుగుతోందన్నారు. అదే సమయంలో ప్రజల సంతృప్తి తెలుసుకునే ప్రక్రియను సమాంతరంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఇసుక టన్ను రూ.475 లు ఉంటే ఏజెన్సీస్ రూ.229లు కోడ్ చేసినా, ఇంకా ఇసుక ధర రూ.400 పైగా అమ్మడం ఏమిటి అని ప్రశ్నించారు. సాధ్యం కానీ ధరను ప్రతిపాదించిన ఏజెన్సీస్ ఎందుకు ఎక్కువ రేటు కు అమ్ముతున్నారు అని ప్రశ్నించారు. ఇసుక సరఫరా విధానంలో 60 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకా మిగిలిన 40 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చెయ్యాల్సి ఉందని ఆమేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇకపై నిర్వహించే సమావేశానికి ఓపెన్, డిసిల్టేషన్ ఏజెన్సీస్ తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పై ఐ వి ఆర్ ఎస్ ద్వారా వొచ్చిన ఫిర్యాదులను సమావేశంలో వినిపించడం జరిగింది. జరిగిన తప్పులు సరిచేసుకోవాలి, ఇకపై రిచ్ లలో ప్రభుత్వ సిబ్బందిని కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఇది తొలి హెచ్చరిక, ఇదే తీరును పునరావృతం చేస్తే తీసుకునే చర్యలకి మిమ్మల్నీ బాధ్యత చేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుత ఇసుక సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులూ లేవని, క్యూ ఆర్ కోడ్ ద్వారా సర్వే వివరాలు ప్రతీ ఒక్క వినియోగదారుడికి ఫోన్ చేసి తన అభిప్రాయం తెలియ చెయ్యాల్సి ఉందన్నారు. ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పర్యావరణ అనుమతుల విషయములో ఖచ్చితమైన మార్గదర్శకాలు పాటించేలా చూడాలని కోరారు. నిబంధనలు పాటించని వారి విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకే ఇసుక సరఫరా రవాణా వ్యవస్థ పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ప్రత్యేక అధికారి సూచనలను అనుసరించి తదుపరి సమావేశం నాటికి జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ , ఈడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి, ఇతర డిఎల్ఎస్ఎస్ సభ్యులు, ఏజెన్సీలో ప్రతినిధులు హాజరయ్యారు.

ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ 'ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5' ఈ నెల 17 నుంచి 19 వరకు మూడు రోజులు పోటీలు జరుగుతాయి అని, ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసినారు. మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, చెన్నై కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అనేక కళాశాలలు ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటాయని, విజేతలకు రూ.4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు, ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ యం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, వివిధ విభాగాల డీన్లు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌డివివి యస్ భీమేశ్వర రెడ్డి, కో ఆర్డినేటర్స్. కే నాగ సురేష్, అద్దూరి సీతారామమూర్తి, యం శంకర్‌సాయిరామ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్‌చైర్మన్‌గా ఆది రెడ్డి నియామకం

విశాలాంధ్ర - అనపర్తి : ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా అనపర్తికి చెందిన డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి నియమితులయ్యారు. శనివారం కడపలో జరిగిన సమావేశంలో నియామక పత్రంను నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, కడప సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్‌కి ఏపీ స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వైస్ చైర్మన్,స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల సురేష్ బాబు, తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ మెరుగు రాధాకృష్ణ గౌడ్, అనకాపల్లి జిల్లా చైర్మన్ హేమంత్ చరపాక పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సమయం కేటాయించాలి

విశాలాంధ్ర కొవ్వూరు : పరిసరాల పరిశుభ్రత గా ఉంచడంలో ప్రతిరోజు కొంత సమయం కేటాయించడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా చేయగలమని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు శనివారం కొవ్వూరు పట్టణంలోని పురవీధుల గుండా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టీ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని , ప్లాస్టిక్ వినియోగించడం వలన పిల్లలనుండి పెద్దల వరకు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా కొవ్వూరు ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ మరియు నారాయణ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలకు సన్నద్ధం

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలో ఈ నెల 17 నుండి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సర్వం సన్నద్ధం చేస్తున్నామని మండల విద్యాశాఖాధి కారులు ఎం.రామన్న దొర, గుబ్బల జ్యోతి ప్రసాద్ అన్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి విశాలాంధ్రతో శనివారం చరవాణిలో మాట్లాడుతూ రాజానగరం మండలంలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు నుండి 761 మంది, ప్రైవేట్ పాఠశాల నుండి 423 విద్యార్థులు కలిసి మొత్తం 1184 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నరనీ చెప్పారు. పరీక్షలు ఈ నెల 17 నుంచి 31 వరుకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలు వద్ద విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆయా కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడీ లేకుండా హ్యాపీగా ఆనందంగా పరీక్షలు వ్రాయాలని అభినందనలు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 1184 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరువుతున్నరని వారి కోసం ఏడు పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. రాజానగరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, నరేంద్రపురం,తోకాడ, కానవరం, దివాన్ చెరువు, సంపత్ నగరం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలు, దివాన్ చెరువులోని సూర్య గ్లోబల్ స్కూల్ నందు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం శాసన సభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ సూచన మేరకు శనివారం పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో వున్న గోకులం గ్రాండ్లో పిఠాపురం పారిశుధ్య కార్మికులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ పూలమాలలువేసి, దుశ్శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అంటే జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్‌కు అపారమైన అభిమానమన్నారు. వారు చేస్తున్న సేవలవల్లే పర్యావరణం చక్కగా ఉంటుందని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటున్నారంటే పారిశుధ్య కార్మికులు పాత్ర చాలా కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, చోడవరం ఇంఛార్జ్ పివియస్ఎన్ రాజు, కాకినాడ అర్బన్ డవలప్మెంట్ అధ్యక్షుడు (కొడా) తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం మున్సిపల్ కమీషనర్ కనకారావు, జనసేన నాయకులు పిల్లా శివశంకర్, కడారి తమ్మయ్యనాయుడు, సూరవరపు సురేష్, బొజ్జా లోవరాజు (నానాజీ), బివిఎన్ రాజు, ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా రీజనల్ కోఆర్డినేటర్ చల్లా లక్ష్మీ, ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అధికార ప్రతినిధి తోలేటి శిరీష, వీరమహిళ కోలా దుర్గ, జనసైనికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ

విశాలాంధ్ర - కడియం : పారిశుధ్య కార్మికులకు తడి చెత్త, పొడిచెత్త విడివిడిగా ఇచ్చి, పంచాయతీ వారితో సహకరించాలని సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్, చంద్ర స్టాలిన్ అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పెద్దలు, డ్వాక్రా సభ్యులు, ప్రజలు, జాతీయ ఉపాధి హామీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్కూల్ విద్యార్థులు, ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎస్సీ కాలనీలో సామూహిక పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీలు నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, ఆకుల సుధాకర్, మరియు వార్డు సభ్యులు, ఎస్సీ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ శాఖా కిరణ్ మరియు స్కూల్ టీచర్స్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాడపల్లి క్షేత్రానికి అశేష భక్తజనం



విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తదనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆలయ మాడవీధులను శుభ్రం చేసారు. ఎమ్మెల్యే సత్యానందరావు మజ్జిగ చలివేంద్రాలను పరిశీలించి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు వేదాశీర్వచనం చేయగా డీసీ చక్రధరరావు స్వామి వారి చిత్ర పటం అందజేసారు. ఎమ్మెల్యే సత్యానందరావు స్వామి వారి అన్న ప్రసాద భవనం వద్ద భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడపల్లి వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, దానికి తగినట్లుగా ఇక్కడ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.42,59,486 సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన ఆదాయం. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పి రాంబాబు వర్మ, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), జి సూర్యనారాయణ రెడ్డి, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, తదితర నాయకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి

విశాలాంధ్ర - పిఠాపురం : బహుజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి కాన్షీరాం అని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గం ఇంఛార్జ్ ఖండవల్లి లోవరాజు కొనియాడారు. శనివారం ఆయన 91వ జయంతి సందర్భంగా పట్టణంలోని పక్షులమర్రిచెట్టు వద్ద ఎస్సీపేటలో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీకోలు శ్రీను, సీకోలు చంటి, ముక్కుడుపల్లి సూర్యచంద్ర, శివకోటి అప్పారావు, వీరరాజు, యేసు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

విశాలాంధ్ర ఏలూరు: పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పిలుపు ఇచ్చారు. స్థానిక ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో డి ఆర్ ఓ వి.విశ్వేశ్వరరావు , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిరాణి, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం ప్రహరీ గోడ లకు సున్నం వేశారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగం గా ప్రతినెలా ఒక థీమ్ తో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థి దశలోనే పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కొండయ్య పాలెం శారదా దేవి గుడి సెంట్రల్ వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా ఇన్చార్జి అధికారి జి వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్.ఎస్. భావన తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి జి వీర పాండ్యన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ దిశగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈరోజు మంచి కార్యక్రమంలో మనం అందరం కూడా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమంగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడడం తగ్గించడం తద్వారా ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కొండయ్య పాలెం శారదా దేవి గుడి సెంటర్ వద్ద ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అందరూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయిం చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందితో నిర్వహించిన రంగోలి కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో వెంకటరావు తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా జె నరసింహ నాయక్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ పృధ్వీ చరణ్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ పురంధరేశ్వరి పరామర్శ

విశాలాంధ్ర-తాళ్లపూడి : చేతికి అందొచ్చిన కొడుకులులేని లోటు తీర్చలేనిదని, వారిని పోగొట్టుకున్న కుటుంబాలకు మరింత ఆసరాగా ఉంటామని రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి అన్నారు. ఆమె శనివారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి విచ్చేసారు. ఇటీవల మహాశివరాత్రి రోజున గోదావరి నదిలో జరిగిన మహా ప్రమాదకర సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు యువకుల కుటుంభ సభ్యులను ఎంపీ పురంధరేశ్వరి కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆ బాధిత కుటుంబాలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదుకోవటం జరిగిందని, ఇంకా వారికి ఏ విధంగా సహకారం అందించగలమో ఆలోచన చేస్తున్నా మన్నారు. ఎంపీ వ్యక్తిగతంగా బాధిత కుటుం బాలకు రూ. 50 వేలు చొప్పున ఐదు కుటుంబాల కు ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కొవ్వూరు ఏమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, మండల బీజేపీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ, మండల జనసేన అధ్యక్షులు గంటా కృష్ణ, ద్విసభ్య కమిటీ సభ్యులు, ఎన్డీయే నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ప్రజలకు సైబర్ నేరాలు ప్రమాదాలు వివరించి వారు చైతన్యవంతులు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాలను ప్రజలకు, మహిళలకు, బాలికలకు స్కూలు కాలేజీల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఏలూరు జిల్లా ఎస్.పి. ప్రతాప్ శివ కిషోర్ అధికారులకు సూచించారు. శనివారం జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. పోలీస్ అధికారులు బేసిక్ విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి, సంబంధిత పోర్టల్‌లో నివేదికలు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలికల సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ను మహిళలు బాలికల ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్ళు, కాలేజీల్లో శక్తి యాప్ ను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆపద సమయాలలో, అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ ను, లేదా డయల్ 112ని సమాచారాన్ని అందిస్తే నిమిషాల వ్యవధిలో బాధితులకు సహాయం అందించబడుతుందని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డి.ఎస్.పి. యు రవిచంద్ర, సీఐ కృష్ణ బాబు, ఎస్.ఐ.లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

28న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: భవననిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 28 న న్యూఢిల్లీలో పార్లమెంటు ఎదుట జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు పిలుపునిచ్చారు. భవననిర్మాణ కార్మికుల చలో న్యూఢిల్లీ , ధర్నా పోస్టరును సిఫాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో యూనియన్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం ఏరియా భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షతన సమావేశం జరిగింది. చలో న్యూఢిల్లీ కార్యక్రమానికి భవననిర్మాణ కార్మికులు తరలి వెళ్లాలని సమావేశం పిలుపు ఇచ్చింది. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి .సోమసుందర్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు వ్యవస్థను జాతీయస్థాయిలో పటిష్టం చేయాలని, వెల్ఫేర్ సెస్సును ప్రస్తుతం ఉన్న ఒక శాతం నుంచి రెండు శాతానికి పెంచి వసూలు చేయాలని, భవననిర్మాణ కార్మికులకు ఇఎస్ఐ వర్తింప చేయాలని, వృద్ధాప్యం కారణంగా పని నుండి విరమించుకున్న కార్మికులకు నెలకు ఆరువేల రూపాయల పింఛను ఇవ్వాలని కోరుతూ మార్చి 28 న ఢిల్లీలో పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టినట్లు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భవననిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు పునరుద్దరణ కోసం రాష్ట్రంలో కార్మికులు సాగిస్తున్న ఉద్యమాన్ని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. యూనియన్ జిల్లా సీనియర్ నాయకులు అంకం భాస్కరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శాసనసభలో రెండుసార్లు ప్రస్తావించారని, కార్మిక మంత్రి స్పందించారని, చర్యలు తీసుకోవడంలో మాత్రం జాప్యం జరుగుతోందన్నారు. జిల్లా యూనియన్ నాయకులు మెండెం జేమ్స్, కోడె సాయి బాలాజీ, ఏరియా కమిటీ గౌరవాధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు, రౌతు శ్రీనివాసరావు, మాదు శ్రీనివాస్, పెరికె శివరామకృష్ణ, పిళ్ళంగోళ్ళ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర ఏలూరు: జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శనివారం త్రాగునీరు, వడగాల్పులు, పదోతరగతి పరీక్షలు నిర్వహణ, పి-4 సర్వే తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తదితరులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేసవిలో వడగాల్పులు, ఎండలు ఎక్కువగా ఉంటాయని విపత్తుల శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నీటిఎద్దటి లేకుండా మున్సిపల్ కమిషనర్లు, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాల ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. కలెక్టరేట్‌లో తాగునీటిని పరిక్షింపచేయాలని చలివేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, ఈఓపీఆర్డీలు తమ పరిధిలో ఉన్న త్రాగునీటి వనరులపై పూర్తి సమాచారం కలిగివుండాలన్నారు. త్రాగునీటి సరఫరాలపై ఎక్కడా ప్రతికూల వార్తలు రాకూడదని స్పష్టం చేశారు. వడగాల్పులను దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ పిల్లలకు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ వెంకటలక్ష్మమ్మను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కార్మికులకు త్రాగునీరు, నీడను కల్పించే చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి సుబ్బారావును కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పి-4 సర్వేపై కలెక్టర్ సమీక్షిస్తూ సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఈనెల 17 నుంచి నిర్వహించే పదోతరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. పేపరు లీకేజీలు వంటివి జరుగకుండా పటిష్ట భద్రతా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్ టి సి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆ సమయాలను , ప్రాంతాలను పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆర్ టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి వరప్రసాద్ ను కలెక్టర్ ఆదేశించారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - రావులపాలెం : ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం లబ్ధిదారులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులను, స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపార వేత్తలకు చెక్కుల పంపిణీ చేశారు. రావులపాలెం కొత్తకాలనీలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడిందని తెలిపారు. పది కోట్ల రూపాయల రుణాలు మండలంలో మహిళలు పొందబోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోము వీర్రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు నూతన శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన సోము వీర్రాజుని రాజమండ్రిలో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, బిజెపి జిల్లా యువ మోర్చ అధ్యక్షులు పాపారావు, ప్రత్తిపాడు బిజెపి మండల అధ్యక్షులు పూట వీరబాబు, రౌతులపూడి బిజెపి మండల అధ్యక్షులు లోదు శ్రీనివాస్, ప్రత్తిపాడు మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి గొనగాని గోపి తదితరులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సోము వీర్రాజుని ఘనంగా సన్మానించారు.